
కథ



# కొక్కొరోకో

తెల్లంగ తెల్లార్తానే పందిరి గుంజ మీందున్న నెమిలిరంగు బెడ్సపుంజు, టపటపమని రెక్కలుకొట్టి గట్టెంగ కూతకూసి, అప్పుడే కోళ్లగూడులోనుండి బయటకొచ్చిన గాజు కోడిపెట్ట తట్టజూసి, ఎనకాముందు సూడకుండా దాని మిందుకు దూకె, గుడ్లకురాని ఆ కోడిపెట్ట పుంజు మిద్సరంగా మిందికి దూకడంజూసి ఒత్తుబోయి శించుకోని ఉరికె, పుంజుగూడా దానెంటబడి ఒక్కరవ్వ దూరం ఎంటబడి 'ఇంగదొరకదులే' అని ఆశ ఇడ్సి ఊడ్సి కువ్వబోసిన కసువు సిదుగుతాండె.



బత్తుల ప్రసాద్

సరుక్కు సరుక్కుమని మజ్జిగ జిలుకు తాన్న సప్పుడుకు కండ్లు దెర్సిన కూరంగాడు. గబక్కిన మంచం దిగి ఒళ్లిర్సుకుని జారిపోతాన్న పంచ ఎగ్గట్టుకుంటా! ఆదల బాదల ఈది వాకిలికాడికి వచ్చి, దినాం మాదిరింగ ఎదురింట ఎంకట లచ్చిమి తిట్టుజూశ, కుచ్చెల పైకెగదోసి కళ్లాపుజల్లుతాన్న ఆ పిల్లను జూసి పొడిదగ్గు దగ్గె. ఆయమ్మి గూడా దినాం మాదిరింగానే వాని తట్టు జూశ. అయితే ఆయాల ఆయమ్మి సూడ్డంలో ఒక్కరవ్వ వారావుండె. 'ఏందబ్బా ఈయమ్మి' అని కూరంగాడు అనుకునేర్కల్ల, ఈన్నిజూసి సన్నంగనవ్వె, ఎందుకాయమ్మి నగుతాంది? పంచేమన్నా ఊడిపోయిందా? అని ఆయమ్మి తట్టు సూచ్చానే పంచ తడుంకుండె,....ఆయమ్మి దాంతో గమ్మనుండకుండ 'నువ్వాన్నే ఉండు' అన్నట్టు సైగజేసి ఇంట్లోకి ఉరికి వసార్లో ఉన్న గంప సంకలో బెట్టుకొని వాకిట కాడికొచ్చి 'నాయుంబడిరా!' అన్నట్టు సైగజేసి ఏటి తిట్టు దావబట్టే. ఆయమ్మి ఉగిత్తలంగా అట్టపిల్సారక కూరంగానికి దిక్కుతెలకపాయ, వాడు గబక్కిన తేరుకుని దండెంమీదున్న సొక్కా తీసుకొని, దాన్ని తొడుక్కుంటా ఆయమ్మి ఎంట ఎల్లబార.

000

కూరంగాడు ఒగిసోడయి పదేండ్లయింటది. పిల్లోడు మంచోడేగాని బుద్ధిశెడ్డది అన్నట్లు రైతుల ఇంట్లో పుట్టిండేగాని, పనీపాట ఏమి శేతగాదు. పొద్దన లేసిన కాన్నుండి బేకారు తిరుగుడు తిరగడం, పోరంబోకువన్లు జెయ్యడం, కనపన్న ఆడమనిషినల్లా ఒకసూపు సూజ్జామని ఎంపర్లాడతుంటాడు.

తండ్రిలేని పిల్లోడు ఒక్కడే కొడుకయిందాన వాళ్లమ్మ తుల్సమ్మ కూరంగాన్ని గోముగాపెంచె, ఒంటి బిడ్డని వరికూడు వండిపెడితే మిడ్సి మిద్దెలెక్కిజూశ అన్నట్టు వాడు తయారయ్య. అట్ట సదువులేదు. ఇట్ట పొలంపన్లు శేతగావు.

ఊళ్లో దేవరదున్నపోతాల, అడ్డంబడి తిరుగుతాంటే...వాన్ని ఎట్టదోవలో పెట్టాల్నో తెలిక సయ్యగ్గుండ.

కూరంగాని కన్ను ఈ మద్దనే సమర్తాడిన ఎంకట లచ్చిమి మిందికి మళ్ల, వాని అలవాటు మాదిరి ఆ యమ్మిని గూడా లొంగదీసుకుండేదానికి ఉపాయం సేచ్చాండె. తెల్లారి లేచ్చానే కండ్లు నల్సుకుంటాపోయి దేవుని పటాల్ను జూసినట్లు వాడు ఆ యమ్మిని జూసి, 'ఏమ్యావచ్చావ్' అన్నట్టు సైగజెయ్యడం వానిపని అయితే ఎంకట లచ్చిమి వాని సూసిసూన్నట్టు పోతాండ.

వారంకింద ఎంకట లచ్చిమి వామిదొడ్లో గడ్డి దూసుతాంటే కూరంగాడు ఎనకమల్లుగాబోయి ఆయమ్మిని అదింపట్టుకుండ. ఆయమ్మ వాన్ని న్యాగ్గా ఇదిలిచ్చికొట్టి, కంపలో పడదోసి తప్పిచ్చుకునిపోయ,

ఆ యిషయం వాళ్లింట్లో శెప్తదేమోనని కూరంగాడు అదురుకుండె. అయితె ఆయమ్మి ఏమి శెప్పినట్టు లేకపోడంతో ఒక్క రవ్వ ధైర్యమొచ్చ, ఆయమ్మి ఎట్టయిన దావకొచ్చుదని, వర్సకు అత్తయినామెతో ఆయమ్మిని పెండ్లిచేసుకుంటానని శెప్పింప, దానికాయమ్మి వంపినోన్ని, వచ్చిందాన్ని ఎడంకాలి మెట్టుతో

కొడతానని శెప్పేంప, దాంతో వాడు ఆ యమ్మిని ఎట్టన్నగాని శేసుకోని దాని వులుసు అన్నాలనుకుండె.

నేను ఎంకటలచ్చిమిని శేసుకుంటానని కూరంగాడు వాళ్లమ్మ తుల్సమ్మతో చెప్తే....'నువ్వింత పోరంబోకు నా కొడుకువు... నీకు పిల్లనియ్యమని నేను వాళ్లనెట్టడిగేది?' అని ఆమె కొడుకును వట్టుకోని ఇదిలిచ్చ.

ఎంకటలచ్చిమి ఎంటంబడిపోతాన్న కూరంగాడు ఏటికాడికి శేరుకుండ, వాడు ఆయమ్మి ఎనకాల్నే నాలుగు బార్ల దూరంలో నడుచ్చాండె. ఆయమ్మి ఏటికాడ నిలబడి పారం శెట్లల్లోకి రమ్మంటదేమోనని అనుకుండె. అయితే ఈడేమి అనుకుంటాండో అంజన వసరేసి తెల్సుకున్నదాని మాదిరింగ ఆయమ్మి కూరంగాని తట్టు తిరిగి ఏటికాడ నీళ్లు ముంచుకునేటోళ్లను, రొంటాలకు కూకుండేటోళ్లను, బరుగొడ్లు, ఎద్దులు కడిగేటోళ్లను జూసి కళ్లసైగలతో 'ఈల్లందరు ఉంటే ఎట్టబ్బా' అని సూపి, ఏట్లో దిగె, ఏట్లో నీళ్లు ఒక్కరవ్వ జాచ్చి ఉండంతో ఆయమ్మి లోతుపెరిగిన కొద్ది కుచ్చెల పైకెత్తుకుంటా నడుచ్చా, సుమారుగా మోకాళ్లపైదాంక ఎత్తుకుండె. నిగ నిగలాడ్తున్న ఆయమ్మి పిక్కలు సూచ్చా కూరంగాడు ఇది నిజ్జంగానా? కలనా? అనుకుంటా నడ్సుకుంటా నీళ్లలో పాశివట్టిన రాయిమీద కాలేసి జారి ఓతికల పడబోయి నిలదొక్కుకుండ.

'ఎప్పుడన్నా నేను ఏటికాడ ఎదురైతే గిరిగిల కాడికిమించి కుచ్చెలపైకెత్తకుండా, తడ్సుకుంటానయినాపోతాన్నాయమ్మి ఇయ్యాల నేను ఎనక ఉండానని కూడా సూడకుండా కుచ్చెల అంత మిందికి ఎత్తుకున్నదంటే ఈరోజు ఈనెక్క'....అనుకుండె, వాడు అట్ట తల్సుకుంటాంటే వానికి కులుకు బజన ఏసినట్లుండె.

పదేడుపోయి పజ్జెనిమిది వచ్చినంటయి ఎంకట లచ్చిమికి అంత బక్కగ, అంత లావుగ కాకుండా మోయునంగుంటది. శామనశాయ, కోలమొకం, ఎన్నిడ్సిన కంకిమాదిరి, గానిగ ఎయ్యడానికి తయారైన శెరుకు తోట మాదిరి రివ రివలాడ్తాంటది. ఇంట్లో బువ్వ జెయ్యడం కాన్నుండి బరుగొడ్లకు గడ్డి, మేకలకు ఆకు ఎయ్యడం దాంక అన్నీ ఆయమ్మే సూసుకుంటాంటది. అన్ని వన్లుబాగా జేసేదాన ఆయమ్మి సదువుకుంటాన్న ఆడపిల్లోల్ల మాదిరి దద్దురు దద్దురుగా గాకుండా అలకాంగా, శెంగు శెంగుమని ఎగిరే జింకపిల్ల మాదిరి గుంటది. వాళ్లది బాగా బతికి సెడిన సంసారం ముగ్గురు మొగపిల్లోల్ల ఎనక పుట్టిన పిల్ల ఎంకట లచ్చిమి. ఆ మద్దన వాళ్లన్నోళ్లు పత్తాపారం జేసి బాగా డీలాపడిరి. అయినా ఒకని కిందికి పోకుండా ఉన్నె దాంట్లోనే మట్టసంగా బతుకు తాండిరి.

ఎంకట లచ్చిమి, కూరంగాడు వాగుదాటి అడ్డదావ మిందికొచ్చిరి. అది దాటినంక వరిమళ్లంబడి నడుచ్చాండిరి. వరిమళ్లంబడి కలుపు తీసేటోళ్లు, నీళ్లు కట్టుకుండెటోళ్లు, గడ్డి దోక్కుంటాన్నాళ్లు శానామంది ఉండిరి. దాంతో ఆయమ్మి కూరంగాని తట్టుజూసి 'ఈడగూడాకాదు'. 'ఇంగొక్కరవ్వముందుకురా' అని సైగజేసి మిట్టదానతట్టు నడ్సుకుంటాపాయ, పాడావు ఎంటబడి దూడ పోయినట్టు వాడాయమ్మి ఎనకాల నడుచ్చాండె. ఈళ్ల లేసినప్పుడే తూరువు తిట్టు ఊరగొండలోనుండి బయటకి వచ్చిన పొద్దు ఈళ్లెంటెంబడే పైకెక్కుతా కూరంగాడు ఎంకట లచ్చిమిని జూసి ఏడెక్కినట్టు ఏడెక్కుతాండ, శరశరాకాల్తాన్న గూడా వాడు పట్టిచ్చుకుండే తట్టులేడు. తీగతొక్కినోని మాదిరి ఆయమ్మి ఎట్ట నడుచ్చాంటే అట్టనడుచ్చాండె.

మిట్టదావంబడి, యాడశెట్లు లేవు, ఆదంతా బరకనేల ఆడాడ బరకశేలల్లో కొందరు మనుసులు దుక్కులు దున్నుతాండిరి. ఎంకట లచ్చిమి మల్లొక్కసారి ఎనిక్కి తిరిగి కూరంగాని తట్టుజూసి, మిట్టలోకి పోదాంరామని సైగజేశ, వాడు ఆయమ్మి శెప్పినట్టు నడ్సుకుంటాపాయ.

ఆయమ్మి నన్ను పెండ్లికి గూడా ఒప్పుకోకపాయ ఇయ్యాల ఇంత ఉగిత్తలంగా నన్ను ఎందుకు రమ్మని పిలిశ!' అని అనుకుంటానే ఉండె. ఆయమ్మి ఇయాల ఎట్టయినా, నా శేతికి దొరుకుతాదిలే అని అనుకుంటాంటే వాని మనుసు గంతులేచ్చాండ.

మిట్టకాడికి జేరుకుండార్క పొద్దు మెడదిన్ల మిందికి వచ్చె, కూరంగానికి ఈవుతోపాటు కడుపులో కాల్తాండె. దినం ఈయాలకు రెండుసార్లు తినేటోడు, ఇయ్యాల లేసిన కాన్నుండి సుక్క మంచినీళ్లయినా తాక్కపోడంతో, వాని నాలిక పిడశ కట్టుకోని పోతాండె. అయినా వాడు ఆయమ్మి మీద మునాసతో అట్టనే ఎంటబడి పోతాండె.

ఎంకట లచ్చిమి మాత్రం గంపలో పెట్టకచ్చు కున్న సొద్ద రొట్టెలు తుంచుకోని తింటా ఉండె.


మిట్టలోకి పోయినంక ఆడ మేకలు కాసేటోళ్లు, జంగిలిగాసేటోళ్లు కట్టవుల్లలు కొట్టుకునేటోళ్లు శానామంది కనవడ్డంతో, ఇంగొక్కరవ్వలోనికి పోయిరి.


పొద్దనన్నెత్తి మిందికొచ్చ, వాడొక్కరవ్వ, బిస్స తగ్గినట్టు అనిపిచ్చానే ఆయమ్మి ఎనిక్కి తిరిగిజూసి 'ఏమయింది' అన్నట్టు సైగజేశ, వాడు ఇంగ నాతో కాడం లేదన్నట్టు తలకాయ ఊప, 'ఇంగొక్క రవ్వముందుకు పోదాంరా అన్నట్లు మల్లా సైగజేశాయమ్మి, అప్పటికే వానికి ఒక వక్క

## అదృష్టమంటే అదీ!

'మొహబ్బతేఁ' చిత్రంతో అందులో ఓ హీరోను వెతుక్కుంటూ అవకాశాలొస్తున్నాయట. ఇంతకూ ఆ అదృష్టవంతుడెవరంటే, జిమ్మీ షేర్‌గిల్. 'మొహబ్బతేఁ'లో ప్రీతీఝాంగియానీకి జోడీగా నటించాడు జిమ్మీ. ఆ చిత్రం చూసిన దర్శకుడు ముకేశ్‌భట్‌ను జిమ్మీ ఆకర్షించాట్ట. అందువల్ల తన కొత్త చిత్రం 'ఏ జిందగీ కా సఫర్'లో అతన్ని హీరోగా తీసుకుంటున్నాడట. నిజానికి ఆ చిత్రంలో ముకేశ్ తీసుకున్న హీరో గోవింద. అతన్ని తీసేసి జిమ్మీకి ఆ పాత్ర ఇద్దామనుకుంటున్నాడు ముకేశ్. గోవింద మాస్‌హీరో కనుక అతనితో గొడవలు రాకుండా చూసుకోవాలి మరి!

ఎస్.





ఆకలి, కాళ్లుపీకడం, కండ్లు దిరగడం, దప్పిక, ఈటన్నిటి దెబ్బకు శెవులగమ్ములు కమ్మినట్టు అయి పక్కనే శిన్నగుంతలో వున్న నీళ్లు తాగుదామని పాయ, ఆ గుంతలో అప్పుడే ఎదో బరుగొడ్డుతొక్కి పోయిందాన పాయ, బురదలేసి నీళ్లన్ని ఎఱ్ఱదాలుగా కనిపిచ్చి రొచ్చువాసన వచ్చాండ, వాడు ఆన్నే కూకుని మోకాళ్లమద్దన తలకాయ పెట్టుకొని 'ఇంగనాతొగాదు' అని అనగాని అది ఆయమ్మికి ఇనవడకపోడంతో శేత్తో సైగజేసి శెప్పె.

000

బెడ్సపుంజు దెబ్బకు కంపశెట్లల్లోకి పోయిన పెట్ట మెల్లంగ గొడ్లకొట్టం కాడికి వచ్చ, పొద్దున్నుండి దానికోసరం కాసిపెట్టుకోనున్న బెడ్సపుంజు, అది కంటబడ్డానే ఎంటబడి తరుంకుండ, అయితే పెట్ట అలకాగుండడంతో తప్పిచ్చుకొని ఉరుకు దీసుకుండె, పుంజుగూడా పెట్ట ఎట్ట ఉరికితే అట్ట ఉరుకుతాండె, పెట్ట అట్టురికి ఇట్టురికి గొడ్ల కొట్టం పక్కనున్న దిబ్బమిందికి ఉరిక, పుంజుగూడా దిబ్బమిందికొచ్చ, పెట్ట ఎనకాల రెండుసార్లు గోలు తిరుగుతానే, దిబ్బలో వున్న శిక్కెంటికలు, దారం పుంజుకాళ్లకు పెనబడె, అది ఎంత గింజుకున్నా అయి ఊడిరాకపాయ, దాంతో పుంజు దిక్కుతెలక అట్టనే కూకుండె, పుంజు డీలావన్నది జూసిన పెట్ట బెదురులేకుండా దాని పక్కనే నిలబడి దిబ్బ సిడుగుతాండె.

000

కూరంగాని పనెయిపోయింది. ఇంగనడ్సలేడని తెల్సిన గూడ 'ఇంగొక్కరవ్వరా' 'ఇంగొక్కరవ్వరా' అంటా ఆయమ్మవాన్ని పిల్సకపాయ, వాడు ఇంగనేను నడ్సలేనని కూలబడె.

ఎంకట లచ్చిమి ఓ దంతెపొద నీడలో కూకొని, వాన్నాడికి రమ్మని పిలిశ, వాడు సొక్కుకుంటా దంతెపొద అంచుకుపాయ, ఇంతలోపల ఆయమ్మి గంపలో వున్న దుప్పటిదీసి నేలమీద పర్సి గంపలోవున్న సొద్ద రొట్టెలు, టిపన్ డబ్బాలో తెచ్చిన మజ్జిగ బువ్వ పక్కనబెట్టి, కాళ్ల పిక్కలు కనిపిచ్చేతట్టు కుచ్చెల సర్దుకొని కూకొని, 'ముందునేంగావాల్నా సద్దిగావాల్నా?' అనడిగ.

కురంగానికి సొద్దరొట్టెలు మజ్జిగ బువ్వ

## ఇంటి గుట్టు వ్యాధి రట్టు

అని పెద్దలు ఊరికే అన్నారా మరి? తమ వ్యక్తిగతాలను గురించి చెప్పమంటే చాలామంది స్టార్లు "నో కామెంట్స్" అనేస్తుంటారు కానీ, నిజాలు మాత్రం చెప్పరు. అదే పక్కింటివాడికి మాత్రం అన్నీ తెలిసిపోతుంటాయి రాకెట్స్పీడ్‌తో. ఇటీవల బీబీసీలో మాట్లాడిన బాలీవుడ్ హీరో అమీర్‌ఖాన్, తన జీవితంలోని నాలుగు ఫెయిలైన రొమాన్సులను గురించి మనసు విప్పి మరీ చెప్పాట్ట అక్కడి ఆంకర్‌కు. అప్పట్లో ఆ డిప్రెషన్‌లో వుండి శిరోముండనం కూడా చేయించుకున్నాట్ట కానీ ఐదోసారి మాత్రం అదృష్టం తన వైపుండి రీనాతో ప్రేమలో పడి ఆమెనే రహస్యంగా మరీ పెళ్లాడేశాడు. మరి ఇది జనానికి తెలియటంతోపాటు రీనాకూ తెలిస్తే ఏమవుతుందో ఊహించలేదా ఆమీర్?

ఎస్.



సూచ్చానే పానం లేసొచ్చినట్టాయ, నాకు ముందుగాల బువ్వే కావాలన, దానికాయమ్మి 'ఆ అట్టయితే ఎట్టయితది అయిరోజు తినేటియేగాదు, అయెందుకులే నాకాడికి రా, దినాం అమైన సైగజెచ్చాంటివే...అన వాన్తో కుశాలబడ్తా, 'ఎంకటలచ్చిమి నీకు దండం పెత్త ముందొక్కరవ్వ రొట్టెన్న ఇయ్యమ్మా', అనె కూరంగాడు.

'ఆ రొట్టెం దిన్నవులే ముందునాకాడికి రారాదబ్బా' అని ఎగతాలిగా అన, ఇంగెప్పుడు నిన్నేమన్ను ఒక్కరవ్వ మజ్జిగ బువ్వన్నా పెట్టమ్మా' లేకపోతే పానం పొయ్యేతట్టుంది అని బంగపడ్డం తిరుక్కుండ, ఆయమ్మి లేసి దుప్పటిమడ్సి గంపలో పెట్టుకొని రొట్టెలు, సద్దివానికిచ్చి, ఇంగొక్కసారి నా యంటపడ్డంగాని, ఎవురెంటవన్నా, ఊళ్లో అందరికి ఈయిశయంజెప్పి నీ మానం దీచ్చ, మొగోనికి ఆడోళ్ల ఎంటపడ్డ మొక్కటే కాదు మొగతనం, మిగతా బతికేపన్లు గూడా తెలిసుండాలి' అని నానాక తిట్లు తిట్టే ఆయమ్మ ఇంటిదావనపాయ.

ఆ రొట్టెలు, మజ్జిగ బువ్వతిని ఆన్నే పండుకొని నిద్దరలేసిన కూరంగానికి బుద్దునికి బోదిశెట్టుకింద గానం వచ్చినట్టు వీనికి దంతెచెట్టుకిందవచ్చె.

అదయినంక కూరంగాడు మళ్లీ రోజునుండే వాళ్లమ్మ ఎంటంబడి శేలకాడికి పోయి యవసాయం పనులన్ని చెయ్యడం తిరుక్కుండె.

రెండునెల్లు తిరక్కుండానే కూరంగాడితో ఎంగటలచ్చిమి పెండ్లికుదిర.

వాళ్లిద్దరిది ఎదురుబొదురు ఇండ్లుగాడంతో రెండిండ్లకు మద్దన పెండ్లి పందిరేసి. పెండ్లి బోగనంగా జరిగ, పెండ్లికూతురు పెండ్లికొడుకు పందిరికి ఒకవారన కుర్చీల్లో కూకోనుండిరి. అందరూ పెండ్లిబువ్వతిని పెండ్లికూతుర్ని పెండ్లికొడుకుని సూసి పోతాండిరి. పెండ్లిపందిరికి కట్టిన మైకులోనుండి మునెయ్యపాడిన 'వచ్చావ ఎఱ్ఱపిల్ల వామిదొట్టికి వచ్చావ ఎఱ్ఱపిల్ల కట్టె కిందికి' అనేపాట వచ్చాంటే ఎంకటలచ్చిమి కూరంగాని తట్టు వారగాజూశ, వాడు ఆయమ్మిని ఓ కంట గమనిచ్చాన్నా ఎరగనట్టు కూకొనుంటే ఆయమ్మి వాని శెయ్యి మెల్లంగిచ్చి ముసిముసిగా నవ్వుకుంటాండె.

కూరంగాడితో ఆయమ్మి అట్ట కుశాల బడ్తాంటే...సూసిన కూరంగాడి తల్లి తుల్సమ్మ పెండ్లికి ముందే తన కొడుకును మంచిదోవలో పెట్టిన కోడల్ను సూసుకుంటామురిసిపాయ. ఈలోపల తొక్కిళ్లకొచ్చిన గాజుకోడిపెట్ట బెడ్సపుంజెంటంబడే తిరుగుతాండె, పెండ్లి బువ్వలు తిని దిబ్బలో పారేసిన ఇస్తరాకుల్లో మిగిలిన అన్నం మెతుకులు ఆ రెండుకోళ్లు తింటావుండె.

